క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండలాల్లోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి సోమవారం పర్యటించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని అదనపు తరగతుల భవనం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొంటారని చెప్పారు. అలాగే చిగురుమామిడి నిర్వాసిత కాలనీ, ఇప్పలపాడు, కొమ్ముగూడెంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వలంటీర్‌లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీ నేతల ఆర్థిక సహాయం



ధర్మారావుపేటలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న నాయకులు

కొయ్యలగూడెం: ప్రమాదవశాత్తు బిడ్డలను కోల్పోయిన రెండు కుటుంబాలకు వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. ధర్మారావు పేట సమీపంలో ఇటీవల చెరువులో పడి అదే గ్రామానికి చెందిన అద్దేపల్లి చందు, తాళ్లపూడి మండలం తాళ్లపూడికి చెందిన కొట్రా గగన్ సందేశ్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు రెండు కుటుంబాల బాధితులను పరామర్శించి వారికి రూ.5 వేలు ఆర్థిక సహాయం, రెండువందల కేజీల బియ్యం అందజేశారు. ప్రభుత్వ సహాయం కూడా అందేలా కృషి చేస్తామని బాలరాజు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిడిపి రవి, నాయకులు ఏలేటి భాస్కర్, ఏలేటి చంద్రం, కైకవరపు గోపి, దిర్శిపాం మధు, తానేటి రాజు, డి.సత్యనారాయణ, ఎం.కాంతారావు, ఎం.ఏసు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వేట చేయరాదు



మత్స్యకారులతో మాట్లాడుతున్న మత్స్యశాఖ సహాయ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు

పోలవరం రూరల్: మత్స్యకారులు నిబంధనలకు విరుద్ధంగా వేట చేయరాదని స్థానిక మత్స్యశాఖ సహాయ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గోదావరి నదిలో పోలవరం, గూటాల ప్రాంతం పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేధించబడిన వలలతో వేట చేస్తున్నారని ఆయనకు ఫిర్యాదు అందడంతో ఆదివారం గోదావరి నది ప్రాంతంలో మత్స్యకారులు నివసించే ప్రాంతాలను పరిశీలించారు. మత్స్యకారులు గోదావరి నదిలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని నిషేధించిన ప్రాంతాల్లో వేట చేయరాదని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. నిషేధించిన వలలతో వేట చేయడం వల్ల కలిగే నష్టాలు, వేట నిషేధ సమయం పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను గోదావరి నదిలో విడుదల చేయడం జరుగుతుందన్నారు. చేపపిల్లలు పెరిగడం వల్ల మత్స్యకారులకు లబ్ధిచేకూరుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వేట చేస్తే మత్స్యశాఖ ఉత్తర్వుల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

మహిళలు కేన్సర్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మహిళలు కేన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కేన్సర్‌ను దరిచేరకుండా జాగ్రత్త పడవచ్చని నగరానికి చెందిన హోటల్ ఎస్ గ్రూప్ అధినేత నారా శేషు సూచించారు. స్థానిక జ్యూట్‌మిల్ వద్ద ధర్మబేరి ప్రాంగణంలో ఇన్నర్ వీల్ క్లబ్, హోటల్ ఎస్ గ్రూపు సంయుక్త ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన సదస్సు, బైక్ ర్యాలీ, మహిళలకు ట్రెజర్ హంట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ట్రెజర్ హంట్ కార్యక్రమంలో పాల్గొని గెలిచిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.5000, రెండవ బహుమతిగా రూ.3000, మూడవ బహుమతిగా రూ.2000 అందించారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ కార్యవర్గ అధ్యక్షురాలు పీడీసీ పీఎస్ లక్ష్మి, సెక్రటరీ జీ. అచ్యుత, కార్యవర్గ సభ్యులు, కేంద్ర పారిశ్రామిక మండలి మాజీ సభ్యులు పులి శ్రీరాములు, ఇళ్ల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కానం రామకృష్ణ, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ఆసరా





ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు తదితరులు, ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

- వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు
- జంగారెడ్డిగూడెంలో ఆసరా చెక్కుల పంపిణీ

జంగారెడ్డిగూడెం: మహిళా సాధికారతకు ఆసరా పథకం ఎంతగానో దోహదపడుతుందని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు పేర్కొన్నారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు రుణమాఫీ అని డ్వాక్రా మహిళలను మోసం చేశారని, కానీ జగనన్న మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలు మాఫీ చేసి వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. జగనన్న ఎన్నికల యుద్ధానికి సిద్ధం అని శంఖారావం పూరించారని, ఎంత మంది అడ్డుకోవాలని చూసినా ఆయన విజయాన్ని ఆపలేరన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు కదిలి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి జగనన్న నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అందుకే మహిళల పేరునే పథకాలు పెట్టి, వారి ఖాతాల్లోనే నగదు జమ చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని వివరించారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందజేసి ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్నారన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చారన్నారు. ప్రజల చెంతకే పాలన తెచ్చిన జగనన్నకు అందరూ అండగా నిలబడి మళ్లీ సీఎంను చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పోల్నాటి బాబ్జి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కాసర తులసీరెడ్డి, గురజాల పార్థసారథి, ఆర్.ఆదివిష్ణు, కఠారి సీతారాంబాబు, మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, హఫీజ్, గెద్దాడ శ్రీను, చిప్పాడ వెంకన్న, పంతగాని వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, తీడా మహేష్, భావన రుషి, షేక్ అమీర్, కౌన్సిలర్‌లు, కమిషనర్ పి.భవానీప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, టీఎంసీ నాగమణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకుంటాం

ఆసరా కార్యక్రమం ద్వారా గత నాలుగేళ్లుగా రుణమాఫీ సొమ్ములు అందుకుంటున్నా. మా డ్వాక్రా గ్రూపునకు ప్రతి ఏటా రూ.73 వేలు వస్తుంది. సున్నా వడ్డీ పథకం కూడా వచ్చింది. నాకు పెంచిన పింఛన్ సొమ్ము ప్రతినెలా 1వ తేదీనే అందుతోంది. మాకు అండగా నిలుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎంగా గెలిపించుకుంటాం.



– ఆర్.సత్యవతి, జంగారెడ్డిగూడెం

సేవలకు పురస్కారం

- దేశంలోనే ఆదర్శంగా నిలిచిన వలంటీర్ వ్యవస్థ
- వలంటీర్ల సేవలను గుర్తించిన ప్రభుత్వం
- వారికి ప్రోత్సాహకంగా అవార్డుల అందజేత



ప్రభుత్వ విధుల్లో నిమగ్నమైన వలంటీర్ (ఫైల్)

చింతలపూడి: స్వచ్ఛంద సేవకు ప్రతీక వలంటీర్. సేవకు ప్రతిరూపంగా రాష్ట్రంలోని వలంటీర్ వ్యవస్థ దేశంలో ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కులాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్న వలంటీర్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల నుంచి ఉద్భవించిన వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వానికి, ప్రజలకు స్వచ్ఛమైన వారధిగా నిలుస్తోంది. వృద్ధులకు ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ అందజేయడంలో వలంటీర్లు పోషిస్తున్న పాత్ర అమోఘం. దూరాభారమైనా వెళ్లి వృద్ధులకు పింఛన్ అందజేస్తున్నారు. కరోనాతో బయటికి రావడానికే భయపడుతున్న తరుణంలో గ్రామ వలంటీర్‌లు విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి వివరాలను ప్రభుత్వానికి చేరవేయడం, ఇంటింటికీ తిరిగి సర్వే చేసి కరోనా లక్షణాలు ఉన్నవారి వివరాలు సేకరిస్తూ భయపడకుండా ప్రతిరోజూ ధైర్యంగా విధులు నిర్వర్తించారు. వలంటీర్‌గా కరోనాని అరికట్టడంలో నేను సైతం అంటూ ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను ప్రోత్సహించి వారిలో మనోధైర్యాన్ని నింపేలా ఏటా వలంటీర్‌లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర, కింద సత్కరిస్తోంది. చింతలపూడి నియోజకవర్గంలో 432 మంది వలంటీర్లు వివిధ కేటగిరీల్లో పురస్కారాలకు ఎంపిక కాగా చింతలపూడి మండలంలో సేవా వజ్ర 1, సేవా రత్న 5, సేవా మిత్ర పురస్కారానికి 426 మంది వలంటీర్లు ఎంపిక అయ్యారు. లింగపాలెం మండలంలో సేవా వజ్ర 1, సేవా రత్న 5, సేవా మిత్ర పురస్కారానికి 290 మంది వలంటీర్లు ఎంపికయ్యారు. కామవరపుకోట మండలంలో సేవా వజ్ర 1, సేవా రత్న 5, సేవా మిత్ర పురస్కారానికి 294 మంది వలంటీర్లు ఎంపికయ్యారు. జంగారెడ్డిగూడెం మండలం రూరల్‌లో సేవా వజ్ర 2, సేవా రత్న 5, సేవా మిత్ర పురస్కారానికి 265 మంది వలంటీర్లు ఎంపికయ్యారు. జంగారెడ్డిగూడెం అర్బన్‌లో సేవా రత్న 5, సేవా మిత్ర పురస్కారానికి 211 మంది వలంటీర్లు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి సేవా వజ్రకు రూ.45 వేలు, సేవా రత్నకు రూ.30 వేలు, సేవా మిత్రకు రూ.15 వేలు నగదు పురస్కారాలను ప్రభుత్వం అందించనుంది.

ఆనందంగా ఉంది



సేవా వజ్ర పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. జీతం కోసమే అయితే వేరే ఉద్యోగం చేసుకోవచ్చు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు చేరువ చేసే కార్యక్రమంలో నేను భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతోనే వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నాను. ఈ ఏడాది గౌరవ పురస్కారాలతో పాటు నగదు బహుమతిని పెంచి ఇచ్చినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు. వలంటీర్ జాబ్ నాకు ఎంతో తృప్తినిస్తోంది.

– పానుగంటి మారేశ్వరరావు, యర్రంపల్లి

వలంటీర్‌గా అవకాశం రావడం అదృష్టం



నా సేవలను మెచ్చి రాష్ట్ర ప్రభుత్వం సేవా వజ్ర పురస్కారానికి ఎంపిక చేయడం ఎంతో సంతోషాన్ని కల్గించింది. ఎన్నో సంవత్సరాలుగా నిరుద్యోగిగా ఉన్న నాకు వలంటీర్‌గా అవకాశం రావడం, ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలగడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. సేవా వజ్ర అవార్డుకి నన్ను ఎంపిక చేసి ప్రజా సేవలో మరింత ముందుకు సాగేలా ప్రోత్సహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాను.

– పులి శ్రీదేవి, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం

పేదలకు సేవ చేసే భాగ్యం దక్కింది



ప్రభుత్వం సేవా వజ్ర పురస్కారానికి ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నాను. నేను బీఎస్సీ కెమిస్ట్రీ చదివాను. ఒకపక్క వలంటీర్‌గా సేవలను కొనసాగిస్తూ ఖాళీ సమయంలో గ్రూప్ – 1, గ్రూప్ – 2 కి సిద్ధమవుతున్నాను. దేశంలో ఎక్కడా లేని గొప్ప సేవా వ్యవస్థగా వలంటీర్ వ్యవస్థ నిలిచింది. పేదలకు సేవలందించే భాగ్యం ఈ వలంటీర్ వ్యవస్థ ద్వారా నాకు దక్కడం ఎంతో ఆనందాన్ని కల్గిస్తుంది.

– పాతూరి ఫణీంద్ర, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం

వైఎస్సార్ సీపీ బలోపేతానికి దిశానిర్దేశం



బాలరాజును కలిసిన కొయ్యలగూడెం పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తల కమిటీ సభ్యులు

కొయ్యలగూడెం: పోలవరం నియోజకవర్గానికి రాజకీయ కేంద్రంగా ఉన్న కొయ్యలగూడెం మండలాన్ని వైఎస్సార్‌సీపీకి దుర్భేద్యంగా మలచాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణ, మండల సమన్వయకర్తల కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే బాలరాజును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ, మండల పరిస్థితుల గురించి కూలంకషంగా చర్చించిన పిదప పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించడంతోపాటు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. పార్టీలో చేరికలపై ప్రధానంగా దృష్టి సారించాలనీ, అనివార్య కారణాలవల్ల పార్టీలో దూరంగా ఉంటున్న క్రియాశీలక నాయకులను పార్టీలో మళ్లీ పుంజుకునేలా చేయాలనీ మహిళలు, యువతకు ఎన్నికలకు సంబంధించి ప్రచార బాధ్యతలు అప్పగించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులైన కారుమూరు సునీల్, తెల్లం రాజ్యలక్ష్మిని అట్టడుగు వర్గాల వారికి సైతం పరిచయం అయ్యేవిధంగా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం కమిటీలోని ఆరుగురు సభ్యులు ఇప్పటికే నిర్వహిస్తున్న విధులతో పాటు అదనపు విధులను కూడా అప్పగించడం జరిగిందన్నారు. కొయ్యలగూడెం టౌన్‌లో నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఎన్నికల కార్యాచరణ ప్రారంభించడానికి ప్రక్రియ ప్రారంభించాల్సిందిగా కమిటీకి బాలరాజు సూచించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మట్ట సత్తిపండు, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, ముప్పిడి వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు



జంగారెడ్డిగూడెంలో మరమ్మతులు చేపట్టనున్న ఏలూరు రోడ్డు

జంగారెడ్డిగూడెం: ఇటీవల వరదలకు, తుపానులకు దెబ్బతిన్న రోడ్లకు మోక్షం లభించనుంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే రోడ్ల పనులు ప్రారంభించగా మరికొన్ని పనులు ప్రారంభం కావాల్సి ఉంది. రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4.02 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆర్అండ్‌బీ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో 10 రోడ్లకు మరమ్మతులు చేపట్టనున్నారు. వరదలకు, తుపానులకు గుంతలు పడి ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయా రోడ్లకు మరమ్మతులు నిర్వహించేందుకు గత ఏడాది అధికారులు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. ప్రస్తుతం ఆయా రోడ్లను మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు కాగా, వీటిలో రెండు రోడ్లకు సంబంధించి పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. మిగిలిన రోడ్లు త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు సమాయాత్తమయ్యారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు.

10 రోడ్లకు మరమ్మతులు

మొత్తం 10 రోడ్లకు మరమ్మతులు నిర్వహించనుండగా, జంగారెడ్డిగూడెం పట్టణానికి సంబంధించి స్థానిక బోసు బొమ్మ సెంటర్ నుంచి నిర్మల ఆసుపత్రి వరకు ఉన్న ఏలూరు రోడ్డు, స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి కాకర్ల జంక్షన్ వరకు ఉన్న అశ్వారావుపేట రోడ్డుకు మరమ్మతులు నిర్వహించేందుకుగాను రూ. 21.30 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో అశ్వారావుపేట రోడ్డు నిర్మాణం ప్రారంభమయ్యింది. అలాగే పోలవరం – కొయ్యలగూడెం రోడ్డు రూ.58 లక్షలు, యర్రగుంటపల్లి – లక్ష్మీపురం రోడ్డు రూ.56 లక్షలు, చేబ్రోలు – దేవరపల్లి రోడ్డు రూ.25 లక్షలు, చింతలపూడి – రావికంపాడు రోడ్డు రూ.40 లక్షలు, శ్రీనివాసపురం – పందిరిమామిడిగూడెం రోడ్డు రూ.50 లక్షలు, చింతలపూడి కామవరపుకోట నుంచి మక్కినవారిగూడెం రోడ్డు రూ.57 లక్షలు, పొంగుటూరు – లక్కవరం రోడ్డు రూ.35 లక్షలు, శ్రీనివాసపురం – పందిరిమామిడిగూడెం రోడ్డు రూ.35 లక్షలు, పొంగుటూరు – లక్కవరం రోడ్డు రూ.25 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో శ్రీనివాసపురం – పందిరిమామిడిగూడెం రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు.

రెండు వారాల్లో పనులు పూర్తిచేస్తాం



ఆర్అండ్‌బీ సబ్‌డివిజన్ పరిధిలో మొత్తం 10 రోడ్లు మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. రెండు రోడ్లను ప్రారంభించాం. త్వరలోనే మిగిలిన రోడ్లు ప్రారంభించి రెండు, మూడు వారాల్లో వాటిని పూర్తిచేస్తాం. జంగారెడ్డిగూడెం పట్టణానికి సంబంధించి రెండు రోడ్లు మరమ్మతులకు నిధులు మంజూరు కాగా, అశ్వారావుపేట రోడ్డు నిర్మాణం ప్రారంభించాం. ఆ పనులు పూర్తయిన వెంటనే ఏలూరు రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తాం.

– సీహెచ్ హరికృష్ణ, డీఈ, ఆర్అండ్‌బీ, జంగారెడ్డిగూడెం

గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి



యర్రంపేటలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కొయ్యలగూడెం: గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు చేసి న్యాయం చేయాలని లేకుంటే మరో దశ ఉద్యమానికి సమాయత్తం కావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం యర్రంపేటలో నిర్వహించిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. న్యాయమైన పరిహారం కోసం రైతులు పెద్ద ఎత్తున ఉద్యమం చేసినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. నష్టపరిహారం పెంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోర్టులో ఆర్బిట్రేషన్ దాఖలు చేసి సంవత్సరాలు గడుస్తున్నా తీర్పులు ఇవ్వడం లేదన్నారు. ఒకవైపు గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ముమ్మరంగా సాగుతున్నాయని రైతులకు మాత్రం న్యాయం చేయకపోవడం సరికాదన్నారు. సర్వీస్ రోడ్లు, బోర్లు కోల్పోయిన వారికి బోర్లు, విద్యుత్ లైన్లు, ఆయిల్ పామ్, కొబ్బరి తదితర ఉద్యాన పంటలకు పరిహారం పెంపు వంటి సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం పెంచి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కొడవటి రామకృష్ణ, పసల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, నాయకులు మాండ్రు సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి ఉత్సవాలు

టి.నరసాపురం: బొర్రంపాలెం గ్రామంలో ఈ నెల 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు శ్రీకనకదుర్గమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వీరంకి వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చివరి రోజు సోమవారం అన్నసమారాధన నిర్వహిస్తామని, అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ జ్యోతిక రెడ్డికి సత్కారం



గురవాయిగూడెంలో జ్యోతిక రెడ్డిని సత్కరించిన కంభం విజయరాజు

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మానవతా కల్యాణ మండపంలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన దల్లి జ్యోతిక రెడ్డి అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్కా లోకేశ్వరరెడ్డి జ్యోతిక రెడ్డికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జరిగిన అభినందన సభలో విజయరాజు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ జ్యోతిక రెడ్డి మాట్లాడుతూ తనకు పదవిని కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వార్డు కౌన్సిలర్ కాసర తులసి రెడ్డి, డాక్టర్ వింగ్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కఠారి సీతారాంబాబు, పార్టీ నాయకులు డెకనాల రాంబాబు, కొప్పుల రవిచంద్రారెడ్డి, రాఘవరాజు ఆదివిష్ణు, గురజా పార్థసారథి, దల్లి నాగేశ్వరరావు, కేదారేశ్వర రెడ్డి, వీరాస్వామి, వెంకటరత్నం, కరుణ, పంతకాని వెంకన్న, నిమ్మ రామకృష్ణ, త్రిపుర సుందరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

కొయ్యలగూడెం: లివింగ్ శాక్రిఫైజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ దేవ సహాయం పేర్కొన్నారు. కొయ్యలగూడెంలోని ప్రధాన కార్యాలయం ద్వారా పోలవరం, గోపాలపురం, చింతలపూడి, నియోజకవర్గాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మండలాలలో తమ సంస్థ తరుపున శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. దొర్కా టైలరింగ్ ద్వారా శిక్షణ తీసుకొనే 28వ బ్యాచ్ సభ్యులకు ఆయన ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఉపకరించే చేతి వృత్తులను శిక్షణలో తెలుసుకోవచ్చని అన్నారు. శిక్షణ అనంతరం సభ్యులకు సంస్థ తరుపున కుట్టు శిక్షణకు చేతివృత్తులకు సంబంధించిన వనరులను సమకూర్చడం జరుగుతుందన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



అచ్చుతాపురంలో ప్రతిష్ఠించిన సీతారామ లక్ష్మణ మూల విరాట్ విగ్రహాలు

కొయ్యలగూడెం: అచ్చుతాపురంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమద్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నూతన ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవం సర్పంచ్ మద్దిపాటి నాగమణి, గ్రామ పెద్దల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గతంలో ఉన్న శ్రీ సీతా కోదండ రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయాన్ని నూతనంగా సుమారు రూ.18 లక్షలతో పునర్నిర్మించారు. ఉదయం 8:15 నిమిషాలకు రోహిణి నక్షత్రయుక్త మీనలగ్నంలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించగా, గత మూడు రోజుల నుంచి ప్రత్యేక పూజలలో పాల్గొన్న 11 మంది దంపతులు తొలి పూజలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఐదువేల మందికి పైగా భక్తులకు మహా అన్న సమారాధన నిర్వహించారు.

జగదాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లిలో కొలువై భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా, వరాలిచ్చే అమ్మగా పూజలందుకుంటున్న జగదాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మార్చి 16 నుంచి ఆరు రోజుల పాటు జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉత్సవాల నిర్వహణకు నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్సవాల ఆలయ కమిటీ చైర్మన్‌గా కక్కిరాల రామారావును, కమిటీ మెంబర్‌లుగా కొప్పుల నాగరాజు, కొత్తపల్లి శ్రీనివాసరావు, సోమగాని సుజాత, గుడెల్లి భాగ్యం, మైలవరపు విజయ, సిర్రి జ్యోతి, కుసుమ వెంకటేశ్వరరావు, బానోతు భద్రంలను నిమించినట్లు తెలిపారు.